WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 215 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 31 జూలై 2025 | వెల : 2-00

## తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం

- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారు
- ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదు
- రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయి



స్వర్ణసాగరం అనంతపురం

ఏపీలో మద్యం వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పు చేస్తే తప్పకుండా అరెస్టవుతారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదంటూ - మిగతా 3లో

# పెట్టుబడులతో ఏపీకి రండి

పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం.. సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

ముగిసిన చంద్రబాబు, లోకేష్ టూర్

ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు



స్వర్ణసాగరం విజయవాడ


సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు అయ్యారు. పెట్టుబడులతో రండి, అవకాశాలు అందు కోండని ఆయా కంపెనీల సీవోలకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ భేటీల సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడుల కున్న అవకాశాలను ప్రాంతాల వారీగా సీఎం వారికి వివరించారు. ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. సింగపూర్, జులై 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని. వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో - మిగతా 3లో



## అనూహ్య రీతిలో బ్రిటన్ గగనతలం మూసివేత

- నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ (ఎన్ఏటీఎస్)లో సాంకేతిక సమస్య
- బ్రిటన్ నుంచి బయలుదేరే అన్ని విమానాలు నిలిచిపోయిన వైనం
- లండన్ లోని ఆరు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం


2



## జాతీయ ప్రయోజనాలను రక్షించుకోవడానికి అన్ని చర్యలు

- ట్రంప్ 25 శాతం సుంకాలపై కేంద్రం స్పందన
- భారత్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న ట్రంప్
- భారత్ ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ ప్రకటన
- జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటామన్న కేంద్ర ప్రభుత్వం

## నాతో డీల్ చేయండి.. ప్రధానమంత్రి వస్తే ఇబ్బంది అవుతుంది!



- అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో చర్చ
- చర్చకు ప్రధానమంత్రి హాజరు కాకపోవడాన్ని ప్రశ్నించిన ఖర్గే
- సభ నుంచి వాకౌట్ చేసిన విపక్షాలు

2

## ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి



ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరిన మంత్రి నారా లోకేశ్

సింగపూర్ లో పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేశ్, ఇతర మంత్రులు

ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ

విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచన



## ఉచిత ప్రయాణానికి గుర్తింపు తప్పనిసరి

- రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లవచ్చు
- ఏపీ మహిళలకు మాత్రమే పథకం వర్తింపు
- పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు,
- ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రోల్లో అనుమతి
- ఆర్టీసీ ఎండీ తిరుమలరావు, చైర్మన్ కొనకళ్ల

స్వర్ణసాగరం గుంటూరు,

ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం తలపెట్టిన ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. - మిగతా 3లో

## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16



2

- విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'
- నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్
- నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16
- ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో

## ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- లక్ష్మీనారాయణకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్
- గుత్తా లక్ష్మీనారాయణ తొలి నుంచి వైఎస్సార్‌సీపీ అభిమాని
- మరో వైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి.. కమ్మ కులంలో పుట్టి.. రెడ్లకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారు

స్వర్ణసాగరం తాడేపల్లి

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పల్నాడు జిల్లాకు చెందిన పార్టీ నాయకుడు గుత్తా లక్ష్మీనారాయణ బుధవారం కలిశారు. సామాజిక వర్గం పేరిట ఆయన్ని టీడీపీ గుండాలు ఓవైపు.. మరోవైపు పోలీసులు సైతం వేధించగా.. భరించలేక ఆత్మహత్యాయత్నం చేశారు. అయితే అదృష్టవశాత్తూ ప్రాణాలతో - మిగతా 3లో





## కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

- పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం
- పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది.
- కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు
- భారత విదేశాంగ మంత్రి జై శంకర్

## లిక్కర్ స్కామ్ సొమ్ము11 కోట్లు సీజ్

- ఇంత భారీ నగదు పట్టుబడటం దేశ చరిత్రలోనే తొలిసారి
- హైదరాబాద్ సమీపంలోని ఫామ్‌హౌసలో స్వాధీనం
- 12 అట్ట పెట్టెల్లో నోట్ల కట్టలు
- దుబాయ్ నుంచి వస్తుండగా శంషాబాద్‌లో ఏ-40 వరుణ్ అరెస్ట్
- అతడిచ్చిన సమాచారంతో సోదాలు
- ఫామ్‌హౌస్ యజమాని కసిరెడ్డి మిత్రుడే
- విజయవాడకు నగదు, వరుణ్ తరలింపు
- ఏసీబీ కోర్టుకు సిట్ సమాచారం



స్వర్ణసాగరం అమరావతి/రంగారెడ్డిజిల్లా

దేశంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయి. కానీ మొట్టమొదటసారిగా స్కామ్‌కు సంబంధించిన నగదు పెద్ద మొత్తంలో దర్యాప్తు అధికారులకు దొరికిపోయింది. కేసులో నిందితుడు ఇచ్చిన సమాచారంతో జరిపిన సోదాల్లో నోట్ల కట్టలు వెలుగు చూశాయి. జగన్ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపులు వసూలు చేసి దాచిన రూ.11 కోట్ల నగదు డంప్ బయటపడింది. హైదరాబాద్ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఏడాదిగా దాచిన ఈ నగదును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లిక్కర్ కేసులో నిందితుడైన వరుణ్ పురుషోత్తం(ఏ-40) ఇచ్చిన సమాచారం ఆధారంగా బుధవారం వేకువజామున - మిగతా 3లో

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'..

- ఆ జిల్లాలో ఆగస్టు 1 నుంచే అమలు!
- ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది.
- మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది.

# కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ పార్లమెంట్ వేదికగా మరోసారి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా బుధవారం రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని వ్యాఖ్యానించారాయన. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ అడుక్కుంది. అంతేగానీ కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు అని అన్నారాయన. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి సంభాషణలు జరగలేదని జై శంకర్ వివరించారు. ఆ



సమయంలో చాలా దేశాలు దౌత్యానికి ముందుకొచ్చాయి. కానీ, జోక్యం సరికాదని ఆయా దేశాలకు చెప్పాం అని జైశంకర్ అన్నారు. "వాళ్లకు(ప్రతిపక్షాలకు) ఒక్కటే చెప్పదల్చుకున్నా.. ఏప్రిల్ 22 నుంచి జూన్ 16 మధ్య ఆ ఇద్దరు నేతలకు ఒక్క ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు" అని స్పష్టం చేశారాయన. మే 9వ తేదీన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పాక్ నుంచి దాడులు జరగవచ్చని హెచ్చరించారాయన. అయితే అలాంటి పరిస్థితి వస్తే భారత్ నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని మోదీ వాన్స్‌తో చెప్పారు. ఆర్టికల్ 370, సింధూ జలాల ఒప్పందం.. నెహ్రూ పాలనలో జరిగిన ఈ తప్పిదాలను మోదీ సర్కార్ ఇప్పుడు సరిదిద్దుతోంది. ఉగ్రవాదాన్ని గ్లోబల్ ఎజెండాలో చేర్చడం ప్రధాని మోదీ వల్లే సాధ్యమైంది అని జైశంకర్ అన్నారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, పాక్ ఉగ్రవాదాన్ని విడిచిపెట్టేదాకా ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారాయన.

# జీఎస్ఎల్వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

**నెల్లూరు:** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైంది. నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసా-ఇస్రో సింథటిక్ ఆపార్చర్ రాడార్ (నిసార్) అనే ఉపగ్రహం నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఈ ప్రయోగం ప్రారంభమైంది జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్ (జీఎస్ఎల్వీ ఎఫ్16) రాకెట్ ద్వారా 2,392 కేజీల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు ఇస్రో సైంటిస్టులు . 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య-సమకాలిక కక్ష్యలోకి నిసార్‌ను ప్రవేశపెట్టారు. భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు 10 ఏళ్లు పాటు సేవలు అందిస్తుంది. భూ కదలికలను నిశితంగా పరిశీలించేందుకు... దాదాపు 11 వేల 200 కోట్ల రూపాయలతో వ్యయంతో నాసా, ఇస్రో సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి.

**భవిష్యత్తులో ఇస్రో-నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు..**

ఈప్రయోగం సందర్భంగా ఇస్రో, నాసా బంధం బలపడి



రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.నారాయణన్ పేర్కొన్నారు. అలాగే, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగన్‌యాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పీఎస్ఎల్వీ సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## కోర్టు గది సరిపోదు.. క్రికెట్ స్టేడియం కావాలేమో..!

# సెంథిల్ బాలాజీ కేసులో సుప్రీం వ్యాఖ్యలు!

తమిళనాడు ప్రభుత్వం తీరుపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ మంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రమేయం ఉన్న ఉద్యోగ కుంభకోణంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి మాజీ మంత్రి డబ్బులు తీసుకున్నట్లుగా అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చి ధర్మాసనం తమిళనాడు సర్కారుపై మండిపడింది. ప్రభుత్వం కావాలనే విచారణను ఆలస్యం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మండిపడింది. ప్రభుత్వం కేసును మూసివేసేందుకు ప్రయత్నిస్తే.. న్యాయశాఖ అడ్డుకుందంటూ మందలించింది. ఈ కేసులో 2000 మంది నిందితులు, 500 మంది సాక్షులుగా ఉన్నారన్న ధర్మాసనం.. భారత్‌లో అత్యధిక మంది విచారణలో పాల్గొన్న కేసు ఇదే అవుతుందేమోనని వ్యాఖ్యానించింది. నిందితులందరికీ కోర్టు గది సరిపోదని.. ఓ క్రికెట్ స్టేడియం కావాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితుడు, సాక్షుల పూర్తి వివరాలు సమర్పించాలని సర్వోన్నత న్యాయస్థానం తమిళనాడు సర్కారును ఆదేశించింది. బాలాజీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ విచారణకు హాజరయ్యారు. అన్నాడీఎంకే హయాంలో సెంథిల్ బాలాజీ రవాణాశాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లంచం తీసుకున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీలో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రవాణాశాఖ కేసులో ఆయనను ఈడీ 2023లో అరెస్టు చేసింది. దాదాపు ఏడాదికిపైగా ఆయన జైలులో



ఉన్నారు. బెయిల్‌పై వచ్చాక ఆయనకు స్టాలిన్ ప్రభుత్వం ఆయనను మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు వరకు చేరడంతో ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు ఈ కేసులో మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కుంభకోణంలో 2వేలమందికి పైగా నిందితులుగా పేర్కొంటూ.. బాలాజీకి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేయడానికి తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రయత్నంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరైన కొద్దిరోజులకే తిరిగి మంత్రిగా నియమించడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 26న బెయిల్ రాగా.. 29న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్టాలిన్ కేబినెట్‌లో గతంలో నిర్వహించిన శాఖలనే మళ్లీ కేటాయించారు.

# అప్పటిలోగా పాక్ లింకులేంటో చెప్పాలి

## గౌరవ్ గొగోయ్‌కు హిమంత హెచ్చరిక

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌తో లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు. గొగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్‌ను పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతం పై పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ



అంశం చర్చకు వచ్చింది. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ "ప్రధాని మోదీ పాక్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన (అమిత్‌షా) ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగొయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు. దేశానికి, సైన్యానికి అనుకూలంగానే తాము మాట్లాడుతున్నామని, శత్రువులుగా మాత్రం తమను పరిగణించవద్దని అన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత హిమంత బిశ్వశర్మ హెచ్చరికలు వెలువడటం గమనార్హం.

## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై



భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీవల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.


## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'




**ఇంటర్నెట్ డెస్క్:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల్ని నియంత్రించేందుకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది. ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచే అమలులోకి వస్తుందని అధికారులు బుధవారం వెల్లడించారు. మంగళవారం జరిగిన సమావేశంలో రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను బుధవారం జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్టులు పెట్టుకొనేలా ఇండోర్‌లో ఓ క్యాంపెయిన్ చేపట్టాలని సప్రే ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇండోర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే.. సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ.5వేల జరిమానా లేదా రెండూ ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇండోర్ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఉల్లంఘనులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసిన నేపథ్యంలో ఇండోర్ జిల్లా యంత్రాంగం కఠినచర్యలకు ఉపక్రమించింది.

## సింధూ నదిలో పడిపోయిన ఐటీబీపీ బస్సు..

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఐటీబీపీ(ఇండో-టిబెటియన్ బోర్డర్ పోలీసులు) ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. వర్షాల కారణంగా అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో పోలీసు సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఐటీబీపీ సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది, బస్సు డ్రైవర్ తప్పించుకున్నారు.



అతి కష్టం మీద వారంతా బయటకు వచ్చారు. గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా సింధూ నది నీటిలో బస్సు మునిగిపోయింది. అయితే, భారీ వర్షాల కారణంగా వాహనం అదుపుతప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సిబ్బందికి సంబంధించిన గన్స్, వస్తువులు నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు మూడు గన్స్‌ను వెతికిపట్టుకున్నట్టు సమాచారం. ఇక, ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

## కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజేయంద్ర



కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత కలహాలు రోజురోజుకు పెరుగుతున్నట్లుగా ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర చేసిన వ్యాఖ్యలతో ఆ రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత కలహాలను ఎదుర్కొంటోందని, పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పుడు ఎమ్మెల్యేల విశ్వాసాన్ని కోల్పోయారని, పార్టీలో భారీ గొడవ జరుగుతోందన్నారు. ఈ దీపావళికి కాంగ్రెస్‌లో పెద్ద ఊహించని ఘటన జరుగుతుందని ఆయన జోష్యం చెప్పారు. మేము ముందు నుంచీ చెబుతున్నామని విజయేంద్ర అన్నారు. మనకు వస్తున్న వార్తలు కాంగ్రెస్ పార్టీలో అంతా బాగాలేదని స్పష్టంగా చెబుతున్నాయన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవచ్చు.. కానీ కాంగ్రెస్ అంతర్గత యుద్ధం ఇప్పుడే మొదలవుతుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎంపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎంగా చేయాలని కోరుకుంటున్నారని.. మరికొందరు ఏసీసీఐ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కోరుకుంటున్నారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యనే కొనసాగాలని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువునా చీలిపోయిందని.. ఎమ్మెల్యేలను ఒప్పించేందుకు సీఎం తమ ప్రాంతాల్లో రూ.50కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రకటించారని.. అయితే, ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదన్నారు. గత కొంతకాలంగా కర్నాటక కాంగ్రెస్‌లో సీఎం పీఠం మార్పులు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# శ్రీసిటీలో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' పథకంపై అవగాహనా సదస్సు

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 30, 2025:**

ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (PM-VBRY) పథకంపై అవగాహనా సదస్సును శ్రీసిటీలో నిర్వహించారు. యువతకు ఉపాధి లక్ష్యంగా ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ ప్రోగ్రామ్ (ELI) అని కూడా పిలిచే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2024%-%25 బడ్జెట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించింది. దీని పట్ల అవగాహన పెంచడం, సమర్థవంతంగా అమలు చేసేలా ప్రోత్సహించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం.ఇందులో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) కు చెందిన ఉన్నతాధికారులు, శ్రీసిటీలోని వివిధ పరిశ్రమల HR ప్రతినిధులు పాల్గొన్నారు. EPFO అధికారులు PM-VBRY పథకంపై సమగ్ర వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తయారీ రంగంలో భారీగా ఉద్యోగాల సృష్టి, కంపెనీ యాజమాన్యాలు మరియు కొత్త ఉద్యోగులకు అందించే ఆర్థిక ప్రోత్సాహకాల గురించి హైలైట్ చేశారు. ఉపాధిని ప్రోత్సహించడానికి రూపొందించిన వేతన-సంబంధిత ప్రోత్సాహకాలను, తప్పనిసరి EPFO నమోదు ఆవశ్యకత గురించి వివరించారు. ఇంకా ఈ పథకం క్రింద లభించే వివిధ ప్రయోజనాలను సమర్థవంతంగా, పారదర్శకంగా పంపిణీ చేయడానికి ఆధార్-ఆధారిత ప్రత్యక్ష బదిలీ (DBT) వినియోగాన్ని విశదీకరించారు. తయారీ రంగ యాజమాన్యాల కోసం రూపొందించిన ప్రత్యేక నిబంధనలను కూడా వివరించారు. అదనపు కేంద్ర PF కమిషనర్ (AP) వీరభద్ర స్వామి, ప్రాంతీయ PF కమిషనర్-I (కడప) రవితేజ రెడ్డి, ప్రాంతీయ PF కమిషనర్-II (తిరుపతి) సతీష్ కుమార్, ఇతర సీనియర్ EPFO అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ సమావేశంలో పాల్గొన్న అధి కారులు, పరిశ్రమల ప్రతిని ధులను సాదర స్వాగతం పలు కగా, , శ్రీసిటీ హెచ్‌ఆర్ ప్రతినిధి వి.శివకుమార్ సదస్సు లక్ష్యాలను వివరించారు. మరియు అందరూ పరస్పర చర్చల్లో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించారు. సుమారు 60 మంది పరిశ్రమ ప్రతినిధులు సదస్సులో పాల్గొన్నారు. ఈ తరహా పలు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ తమకు తగు ప్రోత్సాహం అందిస్తున్న శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.




# గోల్డ్ లోన్ ఫైనాన్స్ రంగంలో ముత్తూట్ మినీ ఫైనాన్స్ అగ్రగామిగా నిలవాలి

**స్వర్ణసాగరం-వెంకటగిరి**

వెంకటగిరి ముత్తూట్ మినీ ఫైనాన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ఏఎంసి చైర్మన్ పునుగోటి విశ్వనాధం

వెంకటగిరిలో లాంఛనంగా ప్రారంభం అయిన ముత్తూట్ మినీ గోల్డ్ లోన్ ఫైనాన్స్ సేవలు గోల్డ్ లోన్ ఫైనాన్స్ రంగంలో ముత్తూట్ మినీగోల్డ్ లోన్ ఫైనాన్స్ అగ్రగామిగా నిలవాలని వెంకటగిరి ఏఎంసి చైర్మన్ పునుగోటి విశ్వనాధం ఆకాంక్షించారు.తిరుపతిజిల్లా వెంకటగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాధం,పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు మంకు ఆనంద్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు ముత్తూట్ మినీ ఫైనాన్స్ చిత్తూరు రీజనల్ మేనేజర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో స్థానిక సిబ్బంది ఘన స్వాగతం పలికారు.రిబ్బన్ కట్ చేసి,జ్యోతి ప్రజ్వలన గావించి గోల్డ్ లోన్ లావాదేవీలను ఈ సందర్భంగా ప్రారంభించారు.ఖాతాదారులకు లోను పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి, వరలక్ష్మి వ్రతం పుస్తకాలను విశ్వనాధం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ ముత్తూట్ మినీ ఫైనాన్స్ దేశవ్యాప్తంగా వినియోగదారుల మన్ననలు పొందుతున్నారు.వెంకటగిరిలో ముత్తూట్ మినీ సేవలు ప్రారంభ కావడం ఆనందనీయమన్నారు.దిన దినా అభివృధి చెంది వెంకటగిరిలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.చిత్తూరు రీజియన్ మేనేజర్ గోపీనాథ్ మాటాడుతూ తిరుపతి రీజియన్ పరిధిలో వెంకటగిరి ముత్తూట్ మినీ ఫైనాన్స్ అగ్రస్థానంలో నిలవాలని అక్షించారు.తిరుపతి రీజియనల్ మేనేజర్ షేక్.మస్తాన్ పర్యవేక్షణలో గోల్డ్,ఇన్సూరెన్స్ విభాగాల్లో బ్రాంచ్ విజయవంతంగా అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి బ్రాంచ్ మేనేజర్ ఉడతా శశిధర్, శ్రీ కాళహస్తి బ్రాంచ్ మేనేజర్ పోలూరు రత్నకుమార్,సిబ్బంది హరీష్,జ్యోతి వెంకట రమణ,ప్రకాశ్, శిరీష చౌదరి పాల్గొన్నారు.





# ఆదర్శ ఉపాధ్యాయుడు..

## తరాలకు వెలుగు పంచిన జీవశాస్త్ర బోధకుడు

## తలారి మాధవరావు

## పల్లిపాలెం నుండి వేగూరు వరకు... 34 ఏళ్ల అవిశ్రాంత విద్యా సేవ...



**కోవూరు, స్వర్ణ సాగరం, జూలై 30:**

విద్యార్థుల భవితకు బాటలు వేస్తూ, సమాజానికి విలువైన పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది. అటువంటి కోవకే చెందుతారు శ్రీ తలారి మాధవరావు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా 34 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించి, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన ప్రస్థానం ఎందరికో ఆదర్శం.

**తొలి అడుగులు, తిరుగులేని ప్రస్థానం**

తలారి మాధవరావు గారు తన ఉపాధ్యాయ వృత్తిని 1963, జూలై 6న అల్లూరు మండలం పల్లిపాలెంలోని ఇందూరు పల్లిలో ప్రారంభించారు. జీవశాస్త్ర స్కూల్ అసిస్టెంట్‌గా 18 సంవత్సరాల పాటు సేవలందించిన ఆయన, గత తొమ్మిది సంవత్సరాలుగా వేగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా పనిచేస్తూ, ఉత్తమ ఉపాధ్యాయుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారు.

**భార్య స్మృతిలో... విద్యార్థులకు ప్రోత్సాహం**

విద్యాబోధనతో పాటు సామాజిక బాధ్యతను కూడా తన భుజాలపై మోశారు మాధవరావు గారు. ఆయనకు దూరం అయిన సతీమణి, దివంగత శ్రీమతి తలారి అనురాధ పేరు మీద ప్రతి సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీలు అందజేస్తూ వారిని ప్రోత్సహించారు. అంతేకాదు, క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఎన్నోసార్లు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు.

**అక్షర యోధుడు, బాలల బాంధవుడు**

అక్షరాస్యత ఉద్యమంలో మాధవరావు గారి కృషి అమోఘం. సొంత నిధులతో అనేక గ్రంథాలయాలకు పుస్తకాలను అందించి, జ్ఞానవ్యాప్తికి తోడ్పడ్డారు. సొంత గ్రామమైన గంగవరంలోని శ్రీనివాసపురం గిరిజన కాలనీలో ఉపాధ్యాయుడిగా పనిచేసినప్పుడు, అక్కడి పిల్లల తెలివితేటలను గుర్తించి, వారిని ఎంతగానో ప్రోత్సహించారు. రైతులు కూలి పనులకు విద్యార్థులను తీసుకెళ్తే, రైతులతో తగువు పడి మరీ పిల్లలు పనిలో కాకుండా బడిలో ఉండాలని వాదించి, వారిని తిరిగి పాఠశాలకు తీసుకొచ్చిన సంఘటనలు ఆయన విద్యార్థుల పట్ల ఉన్న అపారమైన ప్రేమను చాటి చెబుతాయి.

**తండ్రి బాటలో తనయులు – ఆదర్శ కుటుంబం**

పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దిన విధంగానే, తన ఇద్దరు కుమారులు అఖిల్, నిఖిల్‌లపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వారిని డాక్టర్లుగా ప్రోత్సహించి, తమ కలను సాకారం చేసుకునేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఇది ఆయన వ్యక్తిగత జీవితంలోనూ, వృత్తి జీవితంలోనూ ఎంతటి అంకితభావంతో ఉన్నారో తెలియజేస్తుంది.

**కెరీర్ గైడెన్స్‌లో మార్గదర్శకుడు**

విద్యార్థుల కెరీర్ గైడెన్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి భవిష్యత్తుకు మార్గదర్శకుడిగా నిలిచారు మాధవరావు గారు. ఆయన బోధన కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులకు సరైన దారి చూపడంలోనూ విస్తరించింది.

?పనిచేసిన ప్రతిచోటా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మంచి పేరు సంపాదించుకున్న తలారి మాధవరావు గారు, తరతరాలకు ఆదర్శంగా నిలిచే స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం. ఆయన సేవలు విద్యా రంగానికి ఎంతో విలువైనవి.

# ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని బిల్డర్స్ రియల్ వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి



## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 30**

ప్రభుత్వం అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు మరొక అవకాశం ఇచ్చిందని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం, రియల్టర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లడుతూ ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని బిల్డర్స్, రియల్ వ్యాపారులు సద్వినియోగం చేసుకుని మునిసిపల్ శాఖ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రయ విక్రయాలకు ఇబ్బందులు పడుతున్న లేఅవుట్ల యజమానులతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. 2025 జూన్ 30 లోపు అనధికార లే అవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను రేగ్యులైజ్ చేసుకోవడానికి మరోసారి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పేర్కొన్న విధంగా 90 రోజుల లోగా 2025 అక్టోబర్ 24 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్లాన్ అప్రూవల్ లేకుండా వెంచర్లు వేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సువర్ణ కుమార్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు పురపాలక శాఖ నిబంధనలకు అనుగుణంగా తమ ప్లాట్లను రేగ్యులైజ్ చేసుకునేందుకు పటిష్టమైన ఆధారాలు పురపాలక సంఘం వెబ్ సైట్ నందు లేదా టౌన్ ప్లానింగ్ విభాగం, మునిసిపల్ లైసెన్స్ టెక్నీకల్ పర్సన్స్ వారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. పట్టణంలో అనుమతులు లేని కట్టడాలను గుర్తించి యాజమానులకు నోటీసులు అందజేయాలని ప్లానింగ్ సెక్రటరీలకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్టీపి రంగారావు, రియల్టర్లు ఖాదర్, బ్రహ్మారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, ఐతా సుబ్బయ్య, శ్రీనివాసులరెడ్డి, వెంకటరెడ్డి, కాసుల గురవయ్య, లతీఫ్, నాగార్జున రెడ్డి, రోశయ్య, మునిసిపల్ సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినమద్దిపాటి వెంకటరాజు



**గోపాలపురం స్వర్ణ సాగరం**

గోపాలపురం నియోజకవర్గం, ద్వారక తిరుమల మండలం పరిధి లో వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మొత్తం పదకొండు లక్షల తొంభై వేల రూపాయలు (11,92,152 /-) రూపాయల చెక్కులను తిమ్మాపురం గ్రామంలో లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

# ఎమ్మెల్సీ బీద రవిచంద్రన్ ను సన్మానించిన పనబాక దంపతులు



**స్వర్ణ సాగరం (నాయుడుపేట) జూలై 30.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన వర్గాల(బీసీ) సంక్షేమ కమిటీ చైర్మన్,శాసనమండలి సభా నియమాల కమిటీ సభ్యుడిగా నియమితులైన ఎమ్మెల్సీ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి దంపతులు ఘనంగా సన్మానించారు.బుధవారం వారు నెల్లూరు నగరంలోని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కు శాలవాలు తప్పి, పుష్పగుచ్చాలు అందజేసి, సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం టీడీపీ లీగల్ సెల్ నాయ్యవాది పనబాక గంగరాజు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉచిత కంప్యూటర్ డెమో క్లాసు సద్వినియోగం చేసుకోవాలి



**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 30**

కనిగిరి పట్టణంలో ఐడియల్ కంప్యూటర్స్ నందు కంప్యూటర్ నేర్చుకోవాలనుకునే వారికి, కంప్యూటర్ పరిజ్ఞానం లేని వారికి ఉచితంగా కంప్యూటర్ డెమో క్లాస్ నిర్వహిస్తున్నారు. 1/8/ 25న శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ క్లాసు నిర్వహించబడును. ఈ క్లాస్ నందు కంప్యూటర్ బేసిక్స్ ఎమ్మెస్ ఆఫీస్,ట్యాలీ, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్ నేర్పించబడును. కంప్యూటర్ నేర్చుకోవడానికి కేవలం ఏబిసిడిలు మరియు 123 లు మాత్రమే వస్తే చాలు ఎవరైనా కంప్యూటర్ నేర్చుకోవచ్చని ఐడియల్ కంప్యూటర్ డైరెక్టర్ బీజేవి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగులు,విద్యార్థులు,గృహిణులు ఉపయోగించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన సూచించినారు. ఈ డెమో క్లాసు అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి గవర్నమెంట్ సర్టిఫికేట్ ఉచితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకై 9441126340 నెంబర్ నందు సంప్రదించాలన్నారు.

# మేరీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.



**స్వర్ణ సాగరం(నాయుడుపేట)జులై 30.**

నాయుడుపేట పట్టణంలోని సంజయ్య గాంధీ కాలనీ వద్ద ఉన్న మేరీ అనాధ వృద్ధాశ్రమంలో బుధవారం వాకాడుకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి మమత గ్రేస్ జన్మదిన సందర్భంగా ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తొలుత కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ, పాస్టర్లు దయాకర్,షర్మిల తదితరులు పాల్గొన్నారు..

స్వర్ణసాగరం



# పదవి విరమణ సందర్బంగా సేవా సంస్థ లకు విరాళం.



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 30

నెల్లూరు మూలపేట వాస్తవ్యలు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ గూడూరు లో టెక్నికల్ ఆఫీసర్ గా పదవి విరమణ చేసిన గిరీష్ బాబు సింహపురి వైద్య సేవాసమితి (జయభారత్ హాస్పిటల్ )మరియు జనహిత (వాత్సల్య )సంస్థ లకు లక్ష రూపాయలు చొప్పున రెండు సంస్థ లకు రెండు లక్షలు తన పదవి విరమణ కార్యక్రమం లో నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలలో సేవాలాందిస్తున్న ఈ సంస్థ లకు పదవి విరమణ ద్వారా వచ్చే మొత్తం లో విరాళం అందచేశానని తెలిపారు. ఇదే కాకుండా మా డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న డ్రైవర్ కుమార్తె కు గ్రహణ మొర్రే ఆపరేషన్ కోసం 10వేలు, స్వీపర్, స్కావెంజర్, వాచ్మెన్ లకు కూడా పది వేలు రూపాయలు చొప్పున విరాళం అందచేశారు. ఈ విరమణ తరువాత సేవా సంస్థ లో స్వచ్ఛందంగా సేవా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో వాత్సల్య ప్రతినిధులు సాంబశివరావు, దుర్గాప్రసాద్, జయభారత్ హాస్పిటల్ ప్రతినిధులు గురుప్రసాద్, పట్టాభి గారు పాల్గొని విరాళం అందచేచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపి, సన్మానం చేయడం జరిగింది.

## 12వ జాతీయ మహాసభలలో నెల్లూరు జిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి మారు బోయిన రాజా




నెల్లూరు స్వర్ణసాగరం జూలై 30

కేరళ రాష్ట్రంత్రివేంద్రంలో జరుగుతున్న (AIRTWF ) ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ 12వ జాతీయ మహాసభలలో నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొన్నారు. ఈ జాతీయ మహాసభలలో ప్రధాన సమస్యలు ప్రస్తావించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమలు చేయబోతుంది. రాష్ట్రంలో ఉన్న 6,60,000 వేల ఆటో కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏంటనేది, ప్రభుత్వమే నిర్ణయించి ఆటో కార్మికులకి దారి చూపాలని, అదేవిధంగా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ తరపున ఆల్ ఇండియా మహాసభల్లో చర్చించడం జరిగింది.

## ఆకనాంబట్టు లో పౌరహక్కుల పై అవగాహన సదస్సు



పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 30

ఆకానంబట్టు హరిజన వాడ నందు బుధవారం పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమానికి పూతలపట్టు తహసీల్దార్ రమేష్ బాబు గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు ఇంటి పట్టాలు రేషన్ కార్డులు డెత్ అండ్ బర్త్ సర్టిఫికెట్లు స్మశానములకు దారి సమస్యలుఏదైనా సమస్య ఉన్నట్లయితే మా దృష్టికి తెచ్చినట్లయితే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు గ్రామంలో ఎక్కువగా మురికి కాలువలు స్మశాన మనకు దారి ఉన్నదని గ్రామస్తులు తెలియజేశారు ఈ కార్యక్రమంలోరెవిన్యూ ఇన్స్పెక్టర్ అశ్విన్ గారు వీఆర్వోభరత్ పంచాయతీ కార్యదర్శి ధరణి సర్పంచ్ ఎమ్మెస్ మనీ మరియు గ్రామ పెద్దలు దేవరాజు నాయుడు రేవంత్ కమలాకర్ హరీష్ మాజీ సైనికుడు గంగాధరం మనీ గంగాధరం మహిళలుగ్రామస్తులు తదితరులు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్సై నర్సింహులు

కాణిపాకం, జులై 30 స్వర్ణ సాగరం



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎస్ ఐ నరసింహులు.కాణిపాకం బుధవారం జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు కాణిపాకం ఆలయం వద్ద వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ ఐ నరసింహులు తెలిపారు, కాణిపాకం ఆలయం మెయిన్ రోడ్ లో కాణిపాకం ఆటో స్టాండ్ నుంచి అగరంపల్లి ఆర్చి వరకు వన్ సైడ్ పార్కింగ్ చేపట్టాలన్నారు. లాడ్జిల వద్ద దుకాణాల వద్ద కారు బస్సు భారీ వాహనాలు నిలపరాదన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తారని తెలియజేశారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి







## మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 30

మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద సవాలుగా మారిందని మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో బుధవారం బంగారు బాల్యం కమిటి,మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్,సార్డ్స్ సంస్థ సంయుక్త అధ్యర్యంలో మానవ అక్రమ రవాణా ను వ్యతిరేకించాలని “మానవ అక్రమ రవాణా అరికట్టదాం %–% మానవత్వాన్ని నిలబెట్టుదాం” అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహిఒంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని చెప్పారు.మానవ అక్రమ రవాణా అరికట్టి మానవ హక్కులను కాపాడుదామని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు. నిరక్ష్యరాస్యత కూడా అక్రమ రవాణాకు కారణమని అభిప్రాయపడ్డారు.ఆడపిల్లల అక్రమ రవాణా, మిస్సింగ్ కేసులు పెరగటం ఆందోళన కలిగి స్తోందని చెప్పారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్.డి.ఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల తోపాటు సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం బాలల రక్షణ, మహిళల భద్రతకు, ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు.మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను రూపొందించారాని, ప్రతి మహిళ తమ స్మార్ట్ ఫోన్లో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని,ఎలాంటి ఆపద వచ్చినా పోలీస్ 100, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112, చైల్డ్ హెల్ప్ లైన్ 1089 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో స్టాటిటికల్ ఆఫీసర్ పిల్లి రమణా రెడ్డి, కనిగిరి పోలీస్ స్టేషన్ ఎ ఎస్ ఐ భాస్కర్ రావు, బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, సార్డ్స్ ప్రతినిధులు ఎలీషా, పవన్,గుడ్ హెల్ప్ ప్రతినిధులు,వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అడ్డుకోనేందుకు సహకరించండి

**– చిత్తూరు దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగ సౌజన్య వినతి.**

**– చిత్తూరులో ఘనంగా ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం.**

చిత్తూరు,స్వర్ణ సాగరం, జూలై 30




మానవ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు తమకు సహకరించాలని చిత్తూరు ‘ దిశ ‘ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య కోరారు. ఈ మేరకు బుధవారం ఉదయం స్థానిక రైల్వేస్టేషన్ లో రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ సంస్థ ( రియల్ ) ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు తమ స్టేషన్ పరిధిలో బాల్య వివాహాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం కొందరు యువతులను పలు రకాలుగా మోసగించి, వారిచే వెట్టిచాకిరి చేయించుకోవడం, అవయవాలను విక్రయించడం, వ్యభిచార కూపాలకు విక్రయించడం జరుగుతోందన్నారు. దీన్ని అరికట్టేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తమకు సహకరించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరూ తమ మహిళలకు అతి తక్కువ ఖర్చుతో లభించే సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. జిల్లా సహాయ కార్మికాధికారి రాజయ్య మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్లో పిల్లల సంరక్షణ విభాగాలు ఉంటాయని, ఆ విభాగాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలలు, యువతుల విక్రయాలు, బాల్యకార్మిక వ్యవస్థపై 1098 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వచ్చన్నారు. ప్రజలు తమతో పాటు తమ కుటుంబ సభ్యుల జన్మదినోత్సవ కార్యక్రమాలకు అనవసరంగా ఖర్చు పెట్టకుండా బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలను అరికట్టడం, మానవ అక్రమ రవాణా వంటి విషయాలను ఫ్లెక్సీ ల రూపంలో ముద్రించి ప్రచారం చేయాలని సూచించారు. చిత్తూరు రైల్వే స్టేషన్ రైల్వే రక్షక దళం అధికారి జగదీష్ మాట్లాడుతూ కొంత మంది యుక్తవయసు యువతులు, పెళ్లయిన మహిళలు మోసగాళ్ల విసిరే ఉచ్చుల్లో పడి ఇబ్బందుల పాలవుతున్నారని, అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధించి తమ రైల్వే స్టేషన్లలోని 139 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపవచ్చన్నారు. చిత్తూరు రైల్వే స్టేషన్ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, మానవ అక్రమరవాణా తదితర అసాంఘిక కార్యక్రమాలపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ చైల్డ్ ప్రొటెక్షన్ విభాగం అధికారి శివకుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలను అడ్డుకోవడం, మానవ అక్రమ రవాణాన్ని ఎదుర్కోవడం వంటి అంశాలపై తమ శాఖ అప్రమత్తంగా ఉందన్నారు. రియల్ సంస్థతో కలిసి అనేక సార్లు దాడులు, అవగాహన సంస్థలు నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. అనంతరం రియల్ సంస్థ జిల్లా అధ్యక్షులు రామారావుతో పాటు, ఆ సంస్థ ప్రతినిధులు ప్రసంగించారు. ఈ క్రమంలోనే ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై రియల్ సంస్థ ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ హనీషా, రియల్ సంస్థ కమ్యూనిటీ సోషియల్ వర్కర్స్ ఆఫీజాబేగం, జయశ్రీ, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాధారాణి, రైల్వే స్టేషన్ లోని ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలతో జగనన్న మీదున్న అభిమానాన్ని ఆపలేరు :- మాజీ ఎమ్మెల్యే కిలివేటి

స్వర్ణ సాగరం (నాయుడుపేట) జూలై 30.



నాయుడుపేటలోని క్యాంపు కార్యాలయం నందు వైఎస్ఆర్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి , వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి సమావేశమై నెల్లూరు రానున్న జగనన్న పర్యటన గురించి చర్చించిచారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ...వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపైన కూటమి ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం చూస్తే వారికి ఉన్న భయం స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రేపు నెల్లూరు రానున్న జగనన్న జైలులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని, మరియు ప్రసన్న కుమార్ ఇంటి వద్ద వెళ్లి వారిని పరామర్శించనున్న నేపథ్యంలో హెలిప్యాడ్ వద్దకు పదిమంది మాత్రమే, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గారి ఇంటి వద్ద ఎవరికీ అనుమతి లేదు, జైలు దగ్గర నుంచి ప్రసన్న గారి ఇంటి వరకు 15 వాహనాలకే అనుమతి అంటూ ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదు అన్నారు.జగనన్న పర్యటనకు కూటమి ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకునే కుట్రలు ఎంత చేసిన జగనన్న మీద ఉన్న అభిమానాన్ని ఎవరు తలుచుకున్నా ఆపలేరని అన్నారు.



## బంగారుపాలెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురుస్వామి

పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 30



బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా తనను ఎన్నుకున్నందుకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ గారికి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులకు, పూతలపట్టు మండల నాయకులకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ కీలక పదవికి నన్ను పంపిన ప్రతి ఒక్కరికి మరొక సారి నా ధన్యవాదాలు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాను. అలాగే ఆగస్టు 1వ తారీఖున బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ లో జరుగనున్న మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, నాయకులు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## మాజీ సీఎం పర్యటనపై పోలీస్ ఆంక్షలు

**ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్న ఎస్సై వీరేంద్రబాబు**

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 30




మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం నెల్లూరు పర్యటన సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించారు. జిల్లా ఎస్ పి ఆదేశాల ప్రకారం వైసీపీ నేతలు ఎవరైనా జన సేకరణ జరిపి నా రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఫ్లెక్సీలు ఏర్పాటుచేసి నా గుంపులు గుంపులుగా వెళ్లడం వాహనాలలో ప్రయాణించి ర్యాలీలు నిర్వహించడం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే

కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో పోలీస్ శాఖకు సహకరించి శాంతిభద్రతల కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# దాసుకుప్పం బైపాస్ రోడ్డు అలైన్మెంట్ మార్పుకు చర్యలు తీసుకోండి.

## తహసిల్దార్ రాజశేఖర్కు ఎమ్మెల్యే ఆదిమూలం సూచన

సత్యవేడు స్వర్ణ సాగరం జూలై 30

దాసుకుప్పంలో ప్రతిపాదిత బైపాస్ రోడ్డు అలైన్మెంట్కు మార్పుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పలు అంశాలపై తహసిల్దార్ రాజశేఖర్,ఎంపీడీవో త్రివిక్రమరావుతో సమక్షించారు.దాసుకుప్పం బైపాస్ రోడ్డు నిర్మాణానికి 27 కోట్ల రూపాయలు మంజూరు చేయించాను అన్నారు. ఇందులో భూసేకరణకు 20 కోట్లు పోగా, మిగిలిన సొమ్ము రోడ్డు నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉందన్నారు.అయితే ప్రతిపాదిత రోడ్డు అలైన్మెంట్లో మార్పులు చేయడానికి సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులను పిలిపించుకొని చర్యలు తీసుకోవాలని తహసిల్దారుకు సూచించారు.అలాగే అందరికీ రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు ఉండేటట్టు సంబంధిత వీఆర్వోలకు తగిన ఆదేశాలు ఇవ్వాలన్నారు.దలవాయి అగ్రహారంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని శిథిలావస్థకు చేరుకున్న వ్యవసాయ భవనాన్ని కూల్చివేయడానికి తగిన అనుమతులు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సత్యవేడు పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు కాగా,మిగిలిన ఆరు మండలాలకు 30 లక్షల రూపాయలు చొప్పున మంజూరు అయిందన్నారు.ఇదేగాక ఈ ఏడాది కాలంలో నియోజవర్గంలో కాజ్వే,వంతెనల కోసం 30 కోట్ల రూపాయలు మంజూరైనట్టు ఆయన గుర్తు చేశారు.మౌలిక వసతులు ఎక్కడ లోపించిన వెంటనే స్పందించి పరిష్కరి స్తున్నట్టు చెప్పారు.తన 50 ఏళ్ల రాజకీయ ప్రస్తావనంలో ప్రజాసేవకే అంకితమైన టు తెలిపారు.గత వైసిపి హయాం లో ఎంపీ సీటు ఇచ్చిన నిర్వి ఘ్నంగా పరిత్యజిం చి,పెత్త ందారులను ఎదిరించి పార్టీ నుంచి బయటికి వచ్చాను అన్నారు.అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపిలో సీటు ఇవ్వడంతో సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచాను అన్నారు.పైగా అసెంబ్లీలో రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేశానన్నారు. అయితే ప్రస్తుతం తనపై ఎన్నో కుట్రలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అసలు పార్టీ అధికారాలేమి?ఎమ్మెల్యే అధికారాలేమిటో మీరైనా చెప్పండి అని మీడియాను కోరారు.ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు మాట తనకు శిరోధార్యమని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధి విషయంలో కూటమి నాయకుల ందరూ కలిసి రావాలని ఆయన కోరారు.నామినేటెడ్ పోస్ట్ భర్తీలో మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అంబేద్కర్ మండల అధ్యక్షులు రమణ,జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాక స్వామి వారి ని దర్శించుకున్న సినీ నటులు



కాణిపాకం జులై 30 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారిని దర్శించుకున్న సినీ నటులు.కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న సినీ నటులు ఆనంద రామరాజు, సుదర్శన్, మదన్, సాయి, స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, తదితరులు ఉన్నారు.

# బడి బయట పిల్లలు బడిలో చేర్చాలి



స్వర్ణసాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలంలోని కాంపాలెం పంచాయతీలోని చలంవారి గిరిజన కాలనీలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమీపంలోని లక్ష్మీపురం గిరిజన కాలనీ మోడల్ స్కూల్ గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించినట్లు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి వాహనం ఏర్పాటు చేయడం జరుగుతుందని .ఈ అవకాశం విద్యార్థుల వినియోగించుకుని పిల్లలను పాఠశాలలకు వెళ్లడానికి కృషి చేయాలని తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులకు విద్యతోపాటు , విద్యా సామాగ్రి కూడా ఉచితంగా అందిస్తున్నట్లు వారికి తెలిపారు. విద్యార్థులకు తల్లికి వందనం కూడా వస్తుందని, ఈ అవకాశం మీరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు ..అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు పంపించడానికి ఇష్టపడ్డారు. విద్యార్థుల పేర్లను మోడల్ స్కూల్ నందు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఉపాధ్యాయులు సతీష్, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం రోజు బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ లహరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మాత్రమే కాక, చట్టరీత్యా నేరం కూడా. ఇది బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. బాల్య వివాహాలు వారికున్న ఆశయాలను, కలలను చిదిమేస్తాయి” అని పేర్కొన్నారు.సమాజం మొత్తం కలిసి బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బాలల భద్రత, విద్య కోసం ప్రతిఒక్కరూ ముందుకు రావాలని, బాల్య వివాహ రహిత సమాజం కోసం కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సంపూర్ణ, హెల్త్ సూపర్వైజర్ నాగేంద్ర, ఎంపిపిహెచ్ఎ వరలక్ష్మి, ఏఎన్ఎం వేంకటేశ్వర్లు, జడ్పీ హై స్కూల్ ఇన్చార్జ్ టీచర్ కుమార్, పీఈటీలు సుగుణ, నిర్మల తదితర మెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.పాఠశాల స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో చైతన్యం కలిగించే విధంగా జరిగింది.

# ఎంఎల్ఏ మురళీమోహన్ కి ధన్యవాదాలు తెలిపిన వి. గురుస్వామి



ఐరాల, జులై 30 స్వర్ణ సాగరం

ఐరాల మండలం బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా తనను ఎన్నుకున్నందుకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ కి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులకు, పూతలపట్టు మండల నాయకులకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై నమ్మకంతో ఈ కీలక పదవికి నన్ను పంపిన ప్రతి ఒక్కరికి మరొక సారి నా ధన్యవాదాలు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాను. అలాగే ఆగస్టు 1వ తారీఖున బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ లో జరుగనున్న మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు, నాయకులు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వి. గురుస్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారుపాలెం కోరారు.

# ఖాదర ను శాలువతో సత్కరించిన నాయుడుపేట సీనియర్ నాయకులు



స్వర్ణ సాగరం (నాయుడుపేట) జూలై 30.

ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీలో గతంలో మేనేజర్ గా విధులు నిర్వహించిన ఖాదర్ మొహిద్దిన్ బదిలీపై శ్రీకాళహస్తి మున్సిపాలిటీ మేనేజర్ గా వెళ్లడం జరిగింది. ఇంతటితో అతని పదవి కాలం పూర్తి కావడంతో ఇప్పటిదాకా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురి మన్ననలు పొంది పదవి విరమణ చేస్తున్న ఖాదర్ మొహుద్దీన్ కునాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజ్లోల్ల, నాయకులు జయరామయ్య, అన్న మేటి చంద్ర రెడ్డి, పేర్నాటి రాహుల్ పదవి విరమణ అయినా ఖాదర్ మొహుద్దిను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బీసీ ఉద్యమ నేత,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన - డాక్టర్.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్



వి కోట స్వర్ణ సాగరం జూలై 30 వ

చిత్తూరు జిల్లా వి కోట మండలం మంగళగిరి నందు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ నాయకుడు,బీసీల ఉద్యమ నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ7 సంక్షేమ సంఘ గౌరవ అధ్యక్షులు కేశన శంకరరావుని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువతో సత్కరించిన చిత్తూరు జిల్లా బీసీ యువనాయకుడు డాక్టర్.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్. కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధిని ఉద్దేశించి చేపట్టాల్సిన కార్యక్రమాలు,డిమాండ్లను మరియు ప్రస్తుత ప్రభుత్వం బీసీల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా నిర్వర్తించాల్సిన కర్తవ్యాలపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది.అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా దగ్గర్లో వేయబోతున్న నూతన కమిటీల విధావిధానాలపై ఇరువురు చర్చించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు సతీష్ మరియు ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ రెడ్డప్ప కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

ఐరాల జులై 30 స్వర్ణ సాగరం



ఐరాల మండలం,డాక్టర్ రెడ్డప్పకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం, గత ఆరు సంవత్సరాలుగా కుష్టి వ్యాధి అధికారిగా చిత్తూరు జిల్లా ఆస్పత్రిలో పనిచేసి ఐరాలమండలం వైద్యాధికారిగా విధులు చేపట్టినట్టు తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డప్పను అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ,డాక్టర్ జానకి, డాక్టర్ అమర్నాథ్, మిత వైద్య సిబ్బంది, మరియు మిత్రులు ఘనంగా సన్మానించి జ్ఞాపిక ను అందజేశారు. డాక్టర్ రెడ్డప్ప ధన్యవాదములు తెలియజేశారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సమక్షంలో యువత చేరిక



## - నియోజకవర్గంలో బలపడుతున్న బిజెపి

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 30:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు,మహబూబాబాద్ పర్యటన సందర్భంగా బుధవారం డోర్నకల్ మండల పరిధి చప్లతండా శివారు దారావత్ తండాకు చెందిన యువ వ్యాపారవేత దారావత్ నరేష్ నాయక్,తన వందమంది అనుచర గణంతో కాషాయం కండువా కప్పుకుంటున్నట్లు నరేష్ నాయక్ తెలిపారు. తొలత పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.వారి వెంట బిజెపి మైనారిటీ నాయకులు రహిమాన్, గణేష్ నాయక్, దేవ నాయక్, నగేష్,నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటె బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలి

- ప్రధాని మోడీని అడిగి వాగ్దానాలు చేశారా?
- ఎన్నికలకే రైతుబంధు,సంక్షేమ పథకాలు
- వందరోజుల అమలు.. వట్టి మాటలే!
- కాంగ్రెస్ అధికారం చేపట్టి 560 రోజులు

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 30

కరోనా కష్టాల్లోనూ గ్రామాల్లో పారిశుద్ధ్యం,సంక్షేమ పథకాలు అందించిన ఘనత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్కె దక్కుతుందని యువ నాయకులు అభిప్రాయపడ్డారు. మహబూబాబాద్ మార్కెట్ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్,

మాట్లాడారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ మీటింగ్ పెట్టింది.ముఖ్య జాతీయ నాయకులు పాల్గొన్నారు. ఆరు గ్యారెంటీలు,13 వాగ్దానాలు ప్రకటించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.గడపగడపకు తిరిగి గ్యారెంటీ కార్డులు అందజేశారు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలు తులం బంగారం,ఆడపడుచులకు 2,500,పెన్షన్ల పెంపు,రైతుబంధు 15,000,ఉద్యోగులకు పిఆర్సి, సమగ్ర శిక్షణ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నీటి మీద మూటలు గానే మిగిలిపో యా యని ఆరోపించారు. ఎన్నికలకే రైతుబంధు, సంక్షేమ పథకాలు గుర్తుకొస్తున్నాయని ఎద్దే వచ్చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి 560 రోజులు అయిం దని అన్నారు.ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డికి దమ్ముంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సవాల్ విసిరారు. కేంద్రం రిజర్వేషన్ల విషయంలో తస్కారం చేస్తుందని అంటున్నారు.ప్రధాని మోడీని అడిగి వాగ్దానాలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చదువుకుండా లేదా ఆయన నియోజకవర్గానికి వచ్చిన ప్రతిసారి తనను తిట్టకుండా ఉండడని జంగలోలు వస్తే కుక్కలు మొరుగుతాయి పట్టించుకోనని అన్నారు.తమ కార్యకర్తలు, నాయకులపై 36 ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులకు భయపడమని ఓపికతో ఉంటామని ఆయన అన్నారు.సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి,మాజీ సర్పంచులు బోస్ వెంకన్న,పాండు నాయక్,తుమ్మ వెంకటరెడ్డి,సొసైటీ డైరెక్టర్ మన్మథరావు,రాయల వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్లు సంధ్య,అరుణ,శరత్, పోటు జనార్ధన్,హేమచంద్రశేఖర్,

నంజల మధు,ఇంజమ్ కృష్ణయ్య,కడెం బాబు,కొత్త వీరన్న, యశోదర్,గౌస్, బంధం రవి,కాడెం ప్రశాంత్, కొర్ని సంతోష్,వీరన్న, టీచర్ శ్రీను తదితరులున్నారు.




# స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం

కాణిపాకం, జులై 30 స్వర్ణ సాగరం



స్వామివారి నిత్య అన్నదానానికి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదానానికి విరాళం 1,01,500 రూపాయలు (డి.డి) కొంగర నవీన్ , బందార్లపల్లి, పూతలపట్టు మండలం, వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందుచేసిన సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల మండలం సింగల్ విండో అధ్యక్షుడు శేషాద్రి నాయుడు, తదితరులు ఉన్నారు.

# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**– రుద్రపాకు శ్రీనివాసులు పిలుపు,**

స్వర్ణ సాగరం –తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) తొట్టంబేడు మండల మహాసభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభ స్థానిక సిపిఐ కార్యాలయంలో జరగనుంది.ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు రుద్రపాకు శ్రీనివాసులు మాట్లాడుతూ, "భారతదేశంలో సిపిఐ పార్టీ ఒక శతాబ్దం కాలంగా శ్రమజీవుల పక్షాన పోరాటం చేస్తూ, భూమి కోసం, భుక్తి కోసం, సమానత్వం కోసం నిరంతరం ఉద్యమిస్తున్న ఏకైక ఉద్యమ పార్టీగా నిలిచింది," అని అన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సమస్యలు, రైతుల సమస్యలు, మహిళలపై దాడులు, యువత నిరుద్యోగిత వంటి ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ ఎర్ర జెండా పట్టి ప్రజల కోసం పోరాడుతుందని తెలిపారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పి. మురళి, ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొననున్నారు.ఈ మహాసభను జయప్రదం చేయడానికి వ్యవసాయ కూలీలు, ఎన్.ఆర్.ఈ.జి.ఎ (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు), రైతులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనాలని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సభతో పాటు ఒక నూతన కార్యాచరణకు శ్రీకారం చుడతామని పేర్కొన్నారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా అరికట్టుటే క్రై సంస్థ లక్ష్యం





రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 30

రేణిగుంట మండలం జడ్పిహెచ్ఎస్ కరకంబాడి నందు ప్రపంచ మానవ అక్రమ రవాణా దినోత్సవ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ బాల బాలికలు అపరిచితులైన సుపరిచి తులైన జాగ్రత్తగా చెప్పడం జరిగింది. రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ. టోల్ ఫ్రీ నెంబర్లు ప్రతి ఒక్కరికి తెలిసి ఉండేలా అర్థమయ్యే విధంగా చెబుతూ జాగ్రత్తలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో, ఐసిపిఎస్ అరుణ, వన్ స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ రోజా రమణి మాట్లాడుతూ బాలబాలికలు మానసికంగా శారీరకంగా అనేక సమస్యలను ఎదుర్కొంటూ చదువుకు దూరమైన పిల్లలందరినీ కూడా మళ్లీ బడిలోకి రప్పించే విధంగా మన వంతు అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పాఠశాల సిబ్బంది, ప్రగతి స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది, శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్, పాపా నాయుడు పేట మండల కోఆర్డినేటర్ సుభాష్ చంద్రబోస్, ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష, కమ్యూనిటీ ఆర్గనైజర్ సురేష్ ఈ సమావేశంలో ప్రగతి కళానాట్యమండలి గంగులమ్మ బాల బాలికల జాగ్రత్తల పట్ల పాటల రూపంలో పిల్లలకు వివరిస్తూ ఆటపాటలతో అల్లరించారు బాల బాలికల తల్లిదండ్రులు ఎస్ఎంసి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

## మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణస్వీకారం విజయవంతం చేయండి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 30



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లో ఆగస్టు 1న పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ మరియు బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయాలని గంగాధరనెల్లూరు ఇంచార్జి ఎన్ పి భాస్కర్ నాయుడు, బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి ధరణి నాయుడు లు కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1న ఉదయం 9 గంటలకు తగ్గువారిపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీగా వెళ్లి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, తరువాత మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కరి ఆవుల భాస్కర్ నాయుడు మరియు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరియు నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జీలు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం రైతుల కోసమే






## వ్యవసాయ శాఖ ఏడిఏ నాగార్జునసాగర్ వెల్లడి

పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 30.

రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నాగార్జునసాగర్ వెల్లడించారు. బుధవారం తాళ్వాయిపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందించే విధంగా యాంత్రీకరణ పథకాన్ని రైతుల చెంతకు తీసుకొచ్చిందని అర్హులైన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే రాయితీపై వరి విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు, పురుగు మందులు సక్రమంగా సకాలంలో రైతులు పొందేందుకు పంట నమోదు కచ్చితంగా చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న పలు రకాల సాగు పైరులను పరిశీలించి క్రిమి సంహారక మందులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి విజయభారతి, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ లో డెంగ్యూ జ్వరంపై అవగాహనా సదస్సు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 30





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని గుంతూరు పంచాయతీ గుంతూర్ నందు డెంగ్యూ పాజిటివ్ కేసు బంగారుపాలెం పిఎస్ పోలీస్ స్టేషన్ డ్యూటీలు నిర్వహిస్తున్నటువంటి ఉదయ్ కుమార్ కి సిఎంసిలో డెంగ్యూ నిర్ధారణ కాగా వెంటనే ఆశ్రయ హాస్పిటల్ చికిత్స పొందారు ఈ యొక్క విషయం వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి తుంబుకుప్పం హాస్పిటల్ కి సమాచారం వచ్చిన వెంటనే ఎన్విపిడిసిబి సిబ్బంది ఈరోజు పోలీస్ స్టేషన్ బంగారుపాలెం చేరుకుని వైద్య సిబ్బంది మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోహిత్ చంగల్రాయన్ సూచనలు మేరకు పోలీస్ స్టేషన్ ఆవరణంలో డెంగ్యూ అవేర్నెస్ సమావేశం నిర్వహించి డెంగు జ్వరం పై అవగాహన కల్పించారు కల్పించారు ఈ కార్యక్రమంలో తగ్గువారు పల్లి సర్పంచ్ వాణి ప్రియా ఉపసర్పంచ్ లోక నాయుడు పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న పెద్ద కాలువలో నీటి నెలలు ఉండగా వాటిని తొలగించడానికి తక్షణమే కార్యాచరణ చేస్తామని ఆర్ అండ్ బి మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో మేము కలిసి ఉండకుండా ఆ మురికి నీటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు అలాగే సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ డెంగు అవగాహన కల్పించిన మెడికల్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలివి వీలైతే 15 రోజులకు ఒకసారి వచ్చి ఎలాగైనా దోమలు నివారణకి చర్యలు చేపట్టమని అడగడం జరిగింది . అంతేకాకుండా తగ్గువారి పల్లి సెక్రటరీ ఏఎన్ఎం ఎన్ విబీడీసీ టీం. శరత్ కుమార్. సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్,సెల్వ,ఏ ఎస్ఐ మల్లప్ప,సచివాలయం పోలీస్ సిబంది.గుంతూరు ఏఎన్ఎం సరోహిణ్ణి ఎం ఎల్ హెచ్ పి బిందు, ఆశలు పాల్గొని దోమల లేని గ్రామముగా తగిన సూచనలు చేసారు

# డీ వడ్డిపల్లి సర్పంచ్ చెంచమ్మ హఠాత్ మరణం







స్వర్ణసాగరం ప్రతినిధి డక్కిలి

తిరుపతి జిల్లా,డక్కిలి మండలం,డీ వడ్డిపల్లి గ్రామం,సర్పంచ్ వేప మాను చెంచమ్మ అనా రోగ్యంతో బుధవారం స్వర్గ స్తులు అయ్యారు.ఆమె మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆమె పార్థివ దేహాన్ని సందర్శి ంచి,నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని తెలుపుతూ, సర్పంచ్ చెంచమ్మ ఆత్మ శాంతి చేకూరా లని ప్రార్థించారు.ఈ కార్యక్రమానికి డక్కి లి మండలం తెదేపా నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకై మల్టీస్టేక్ హెూల్డర్స్ కన్వర్జేన్సీ మీటింగ్





రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 30

రేణిగుంట మండలం తూకివాకం గ్రామపంచాయతీ నందు ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మల్టీ స్టేక్ హెూల్డర్స్ తో డ్రాప్ అవుట్, బాల కార్మికులు, బాల్య వివాహాల విషయంగా కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశం లొ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పథకాలు అన్నిటిని కూడా సద్వినియోగం చేసుకోలేకపోవడం వల్ల ఏఎన్ఆర్ కాలనీగ్రామంలో డ్రాపౌట్లు, బాల కార్మికులు ఎక్కువమంది ఉన్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తల్లిదండ్రులలో మార్పు తీసుకురా గలిగితేనే గ్రామంలోని సమస్యలైన డ్రాప్ అవుట్, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ వంటి వాటిని అరికట్టడానికి అవకాశం లభిస్తుంది. దీనికోసం మనందరం కలిసి ఒక ప్రణాళికను తయారు చేసుకుని దాని ప్రకారం కలిసికట్టుగా పనిచేయాల్సిన ఆవశ్యకత ఉంది అన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ వీఆర్వో మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ ఎస్ ఏఎన్ఆర్ కాలనీ ప్రధానోపాధ్యాయులు కుమార్ సోమ నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో 25మంది వరకు డ్రాప్ అవుట్ లు ఉన్నారు. వారిని మోటివేట్ చేయడానికి మా వంతు కృషి చేస్తున్నాం. మీ అందరి సహకారం లభిస్తే తిరిగి వారందరినీ పాఠశాలకు రప్పించడం సులభతరం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎంతవరకైనా సహాయం చేయడానికి నేను ముందు ఉంటానని ఓపెన్ స్కూల్ లో జాయిన్ అయ్యే విద్యార్థులకుఖర్చు కూడా నేను భరిస్తానని ప్రతి ఒక్కరు చదువుకోవాలని మాట్లాడడం జరిగింది పంచాయతీ సెక్రటరీ రమేష్, అంగన్వాడీ సూపర్వైజర్ అనంతలక్ష్మి, గ్రామ సర్పంచ్– ఎమ్మెస్కే హేమావతి, వెల్ఫేర్ అసిస్టెంట్ లహరి అంగన్వాడి వర్కర్లు – రాధా ఆశా వర్కర్లు పాల్గొనడం జరిగింది ప్రగతి సంస్థ సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష శ్రీకాళహస్తి, పాపానాయుడుపేట ఏర్పేడు, మండల కోఆర్డినేటర్లు ఈ సమావేశంలో డ్రాపోర్ట్స్ మెయిన్ స్ట్రీమ్ తెచ్చే దిశలో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి అందరి సహకారంతో ముందుకు వెళతామని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది. ఎస్ఎంసి విసిపిసి, సి బి ఓస్ కమ్యూనిటీ ఆర్గనైజర్ సురేష్ పాల్గొన్నారు.












**స్వర్ణ సాగరం సూళ్లూరుపేట/ఇస్రో జూలై :**

ఇస్రో,నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ జీఎస్ఎల్వీ–ఎఫ్16 ప్రయోగం విజయవంతమైంది.నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించనుంది.భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తొలిసారి సంయుక్తంగా రూపొందించిన నాసా–ఇస్రో సింథటిక్ ఆపార్చర్ రాడార్ (నిసార్) ఉపగ్రహం జీఎస్ఎల్వీ–ఎఫ్16 వాహనక నౌక ద్వారా నింగిలోకి దూసుకెళ్లింది.బుధవారం సాయంత్రం 5గం40నిలకు ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ–ఎఫ్16 రాకెట్ ప్రయోగం విజయవంతంగా నిర్దిష్ట కక్షలోకి %న%ప్రవేశించిన నిసార్ ఉపగ్రహం భూమి పై జరిగే వాతావరణ మార్పులకు ఎప్పటికప్పుడు పసిగట్టి ఇస్రో సెంటర్లకు అందించనున్నట్లు వెల్లడించిన శాస్త్రవేత్తలు,నిసార్ ఉపగ్రహం రాకెట్ ప్రయోగం ద్వారా 18 నిల 40 సెకండ్లకు రాకెట్ నుండి విడిపోయి కక్షలోకి నిసార్ ఉపగ్రహం చేరుకుంది.జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్ రాకెట్ ద్వారా 2,392 కేజీల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంప్యారు.98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య–సమకాలిక కక్ష్యలోకి నిసార్ ఉపగ్రహమును పంప్యారు.భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు 10 ఏళ్ల పాటు సేవలు అందించనున్నట్లు ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు.భూ కదలికలను పరిశీలించేందుకు,దాదాపు 11 వేల 200 కోట్ల వ్యయంతో నాసా,ఇస్రో సంయుక్తంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు.ఈ నేపథ్యంలో ఇస్రో 35 నుండి 40 రోజుల పాటు వివిధ రకాల టెస్టులు చేసి నిసార్ ఉపగ్రహం సేవలను ప్రజలకు అందించనున్నారని వెల్లడించిన శాస్త్రవేత్తలు,నిసార్ ఉపగ్రహం పూర్తిగా వాతావరణ సమాచారాన్ని అందిస్తుంది,ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించి సమాచారంను చేరవేస్తుంది.నిసార్ ఉపగ్రహంలో ఉన్న సాంకేతిక పరికరాలను నాసా,ఇస్రో సంయుక్తముగా రూపొందించి అమర్చడం జరిగిందని తెలిపిన ఇస్రో శాస్త్రవేత్తలు.ఈ నేపథ్యంలో మంగళవారం సూళ్లూరుపేట పట్టణంలోని వెలసివున్న గ్రామ దేవత చెంగాలమ్మను దర్శించుకుని జీఎస్ఎల్వీ–ఎఫ్16 నాసా ఇస్రో సంయుక్తంగా చేపట్టనున్న రాకెట్ ప్రయోగం విజయవంతం అవ్వాలని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం మంగళవారం మధ్యాహ్నం కౌన్డోన్ ప్రక్రియను ప్రారంభించారు ఈ కౌన్ డౌన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసుకుని బుధవారం సాయంత్రం 5గంల40నిలకు జీఎస్ఎల్వీ–ఎఫ్16 విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని తెలిపిన ఇస్రో చైర్మన్.

**భవిష్యత్తులో ఇస్రో–నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు.**

ఈప్రయోగం సందర్భంగా ఇస్రో,నాసా బంధం బలపడి రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.నారాయణన్ పేర్కొన్నారు.చంద్రయాన్–4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ఈ ఏడాది చివరి నాటికి గగన్యాన్–1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు సిరీస్లో కూడా మరో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.పీఎస్ఎల్వీ నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## శ్రీ వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు,





**స్వర్ణ సాగరం –తొట్టంబేడు,**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం తాటిపర్తి పంచాయతీ పరిధిలోని మల్లిగుంట గ్రామంలో శ్రీ వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు కొగిలి సుబ్రహ్మణ్యం ఆయనతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉన్నం వాసుదేవ నాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెరుమాళ్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు సహా పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలా ఆధ్యాత్మికతను పెంపొందించే కార్యక్రమాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్తామని నాయకులు తెలిపారు.

## వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన - దద్దాల,చింతలచెరువు







**కనిగిరి స్వర్ణ సాగరం జూలై 30**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి వెలిగండ్ల మండలం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసిల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి,వెలిగండ్ల మండలం మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల మండలం వైసీపీ పార్టీ యూత్ అధ్యక్షులు సర్పంచ్ తాతపూడి సురేష్, అరువేముల సర్పంచి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మారం వెంకటేశ్వర రెడ్డి,గుడిపాటి పల్లి ఎంపీటీసీ పాపా బత్తిని నాగేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ సైకం వెంకటేశ్వర రెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,తురకపల్లి సర్పంచ్ రవీంద్రారెడ్డి, రాగి పిండి బాలకృష్ణ, కలికా నారాయణ, గొల్లపల్లి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆ విషయంలో మేము పాస్ అయ్యాం : నాగవంశీ

'ఈమధ్య కాలంలో సినిమాలకు ఓపెనింగ్స్ రాబట్టడం పెద్ద ఛాలెంజ్ అయిపోయింది. ఆ పరంగా చూస్తే మేము(కింగ్‌డమ్) పాస్ అయ్యాం. బుకింగ్స్ బాగున్నాయి. మంచి వసూళ్లతో సినిమా ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను'అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్ కీలక పాత్ర పోషించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నాగ వంశీ మాట్లాడుతూ.. 'ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం కాదు. గౌతమ్ తిన్ననూరి శైలి ఎమోషన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే అంశాలతో తెరకెక్కిన గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది. ఈ సినిమా కోసం సెట్స్ వేయలేదు. ఎక్కువ భాగం రియల్ లొకేషన్స్ లో షూట్ చేశాం. మా టీమ్ పడిన కష్టం మీకు తెర మీద కనిపిస్తుంది." అన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది." అన్నారు. 'విజయ్ లాంటి నటుడితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని భాగ్యశ్రీ బోర్సే అన్నారు.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్..



## హీరో, దర్శకుడు నన్ను ట్రై చేశారు..
### నిత్యా మీనన్ షాకింగ్ కామెంట్స్



మల్టీటాలెంటడ్ యాక్టర్స్‌లో నిత్యా మీనన్ ఒకరు. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది. స్లో అండ్ స్టడీగా సినిమాలు చేసుకుంటూ వెళుతుంది. 'అలా మొదలైంది' నుంచి 'భీమ్లా నాయక్' వరకూ విభిన్న పాత్రలతో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా తమిళ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి సార్ మేడమ్ అనే చిత్రం చేసింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది. నిత్యా మీనన్, విజయ్ సేతుపతి జంటగా నటించిన సార్ మేడమ్ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల కాబోతోంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో, సత్య జ్యోతి ఫిల్మ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నిత్యా మీనన్ పాల్గొంది. ఈ సందర్భంగా పెళ్లిపై ఆమెకు ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా నన్ను విజయ్ సేతుపతి గారు, దర్శకుడు పాండిరాజ్ గారు చాలా ట్రై చేశారు" అని నవ్వుతూ చెప్పింది. అయితే ఇది కొంచెం డబుల్ మీనింగ్‌గా అనిపించడంతో వెంటనే విజయ్ సేతుపతి జోక్యం చేసుకొని.."సరిగ్గా చెప్పు.. వేరే అర్థాలు వస్తాయి!" అని అన్నారు. దీనిపై వెంటనే నిత్యా క్లారిటీ ఇచ్చింది. "అయ్యో, నేను అలా అనలేదు! పెళ్లి విషయంలో వాళ్లు నన్ను మోటివేట్ చేస్తూ ఉండేవాళు అని చెప్పాలనుకున్నాను" అని వివరణ ఇచ్చింది. ఈ సంఘటనతో అక్కడున్నవారంతా తెగ నవ్వేశారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది నిత్యా మీనన్ ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పలు హిట్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఆమె 6 భాషల్లో మాట్లాడగలదనే టాక్ కూడా ఉంది. విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ఇద్దరికీ తెలుగు ప్రేక్షకుల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. అందుకే 'సార్ మేడమ్' సినిమా తెలుగులో కూడా మంచి రెస్పాన్స్ పొందే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.

## విజయ్ దేవరకొండతో మరోసారి రష్మిక?




టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. కింగ్‌డమ్ సినిమాతో విజయ్ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక విషయానికి వస్తే.. ప్రస్తుతం మైసా అనే చిత్రంలో నటిస్తుంది.